# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక


తెలంగాణ | మంగళవారం, 03- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 36 | పేజీలు 08 | వెల : 6/-


## ముంచుకొస్తున్న మరో తుపాన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మరో తుపాన్ తెలుగు రాష్ట్రాలపైకి ముంచుకు రాబోతోంది. తెలంగాణ లో మరో మూడురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హె చ్చరించింది. ఈ నెల 5 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవన ద్రోణి జైసల్మే ర్, రైసేన్, చింద్వారా, తూర్పు విదర్భ ప్రాంతంలోను న్న వాయుగుండం కేంద్రం గుండా పొరుగున ఉన్న తెలంగాణ, మచిలీపట్నం మీదుగా వెళ్తుందని తెలిపింది. ఇది ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు ఉందని పేర్కొంది.

మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, భూ పాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.



### కామారెడ్డిలో 25.4సెం.మి వర్షం

రాష్ట్రంలో సోమవారం పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. గడిచ 24 గంట ల్లో కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా కామారెడ్డి జిల్లా కేం ద్రంలో 25.4, సదాశివ్‌నగర్‌లో 24, నిజామాబాద్ జిల్లా తుంపల్లిలో 22.1 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది. ఉట్నూరులో 167 మి.మి, ఇంద్రవెల్లిలో 146, సిరికొండలో 120, ధర్మపురిలో 122, మేడిపల్లిలో 120, రాయ్‌కల్‌లో 120, మెట్‌పల్లిలో 119, సారంగపూర్‌లో 114, జైనూర్‌లో 178, పాపన్నపేటలో 152, ఆల్లదుర్గలో 117, శంకరంపేటలో 113, కుల్చారంలో 104,

## జన జీవనం అస్తవ్యస్తం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేశాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో శనివారం నుంచి సోమవారం ఉదయం వరకూ తెలంగాణలో ఎక్కడ చూసినా భారీ వర్షాలే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా అయితే వరదల ధాటికి అతలాకుతలం అయ్యింది. వాగులు, వంకలు ఏకమై పొంగిపొర్లి.. గ్రామాలు, కాలనీల్లోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తాయి. పలు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్‌లు ధ్వంసం కావడం, మరోవైపు రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇక హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాల్లో జనాలు ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితి. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రాకపోకలు దాదాపు బంద్ అయ్యాయి. ఖమ్మం నుంచి బయటికి రాలేని పరిస్థితి.. అక్కడి నుంచి ఎటూ వెళ్లలేక జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాల్లో వాగులు వంకలు ఉరకలెత్తడంతో రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయి. కొన్నిప్రాంతాల్లో చెరువులు, ప్రాజెక్టులు జలకళ సంతరించుకోగా, పలుచోట్ల నీటివనరులకు గండి పడి పంట పొలాలలను నాశనం చేశాయి. వరుణ ప్రతాపానికి కొన్ని ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఎటు చూసినా కనుచూపుమేరలో వరద నీరు కనిపిస్తోంది. మహబూబాబాద్ నుంచి నలువైపులా రాకపోకలు స్తంభించాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లో కురిసిన వర్షాలకు వరి, మొక్కజొన్న, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. అధికారులు త్వరితగతిన నష్టం అంచనా వేసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. అధికారులు తక్షణం చొరవచూపి సాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. కుండపోత వర్షాలకు ఉమ్మడి ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మాలన్ గొందిలో వరద ధాటికిలో లెవల్ వంతెన కొట్టుకుపోయింది. రవాణా సౌకర్యం లేక ఆదివాసీలు అవస్థలు పడుతున్నారు. జిల్లా పాలనాధికారి వెంకటేశ్ దోత్రే ఘటనా స్థలికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. మున్నేరు వాగు ఉప్పొంగి మూడు రోజులుగా ఖమ్మం వాసులు వరదనీటిలోనే ఉండిపోయారు. సోమవారం నాడు వరద కాస్తా తగ్గుముఖం పట్టడడంతో తమ తమ ఇళ్లకు చేరుకొని జరిగిన నష్టాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఇళ్లలో మోకాళ్ల లోతులో కూరుకుపోయిన బురదను ఎత్తిపోసే పనిలో నిమగ్నమయ్యారు. నిత్యావసరాలు, విద్యార్థుల సర్టిఫికెట్లు,ఇళ్లలోని టివిలు, ఫ్రీజ్‌లాంటి వస్తువులు పూర్తిగా తడిపిపోవడంతో భారీగా నష్టం వాటిల్లింది.



## జాతీయ విపత్తుగా ప్రకటించండి

- మీరే స్వయంగా వచ్చి పరిశీలించండి
- భారీ వర్షాలు, వరదలపై ప్రధాని మోడీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- మరణించిన వారి కుటుంబాలకు ఇచ్చే పరిహారం రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు
- చనిపోయిన పాడి పశువులకు రూ.50 వేలు, మేకలు, గొర్రెలకు రూ.5 వేల పరిహారం
- తక్షణ సాయం కోసం ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి, కొత్తగూడెం కలెక్టర్లకు రూ.5 కోట్లు విడుదల
- ఎన్‌డీఆర్‌ఎఫ్ తరహాలో పోలీసు సిబ్బందికి శిక్షణ టీజీడీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేస్తాం : సమీక్షలో సీఎం నిర్ణయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాల వల్ల పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం, లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిన నేపథ్యంలో ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. నష్టాన్ని పరిశీలించేందుకు స్వయంగా రాష్ట్రానికి విచ్చేయాలంటూ ఆయన్ను కోరారు. ఈ మేరకు ప్రధానికి లేఖ రాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అతి తక్కువ సమయంలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు కురవడానికిగల కారణాలు, రాగల రెండు మూడు రోజుల వాతావరణ పరిస్థితుల గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఊహించిన దానికంటే ఎక్కువగా ఈ యేడాది వర్షాలు పడ్డాయని వాతావరణ శాఖాధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. గతంలో ఏ అయిదేండ్లకో, పదేండ్లకో ఇలాంటి కుంభవృష్టి కురిసేదని వారు తెలిపారు. ఇటీవల తరచూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. ఈ విషయమై మరింత లోతైన అధ్యయనాలు కొనసాగుతున్నాయని వివరించారు. సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అన్ని విభాగల అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే వెంటనే సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా 24 గంటలూ పరిస్థితిని పర్యవేక్షించాలని అన్నారు. చెరువులు, కల్వర్టులు, లోలెవల్ కాజ్‌వేలు, ఇతర ప్రదేశాల్లో వివిధ శాఖల అధికారులతో పర్యవేక్షణ చేయించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ పరిస్థితులపై ప్రతి మూడు గంటలకో బులెటిన్ విడుదల చేయాలని ఆయన సూచించారు. వర్షాలు, వరదలతో చనిపోయిన వారి కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. చనిపోయిన పాడి పశువులకు ఇచ్చే పరిహారాన్ని రూ.30 వేల నుంచి రూ.50 వేలకు, మేకలు, గొర్రెలకు చెల్లించే పరిహారాన్ని రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతున్నట్టు వెల్లడించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో రూ.లక్షన్నరకు పైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అధికారులు సీఎంకు తెలిపారు. అయితే నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టు వార్తలొస్తున్నాయనీ, తక్షణమే రంగంలోకి దిగి ఆయా వివరాలను సేకరించాలని సీఎం ఆదేశించారు. కామారెడ్డిలో వరదలు వచ్చినప్పుడు పంట నష్ట పరిహారాన్ని వెంటనే విడుదల చేశామనీ, ఇప్పుడు కూడా అలాగే చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సంబంధిత వివరాలను సమగ్రంగా పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వ బృందాలు సైతం తక్షణమే పంట నష్ట పరిశీలనకు వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ఎనిమిది బెటాలియన్లలో మూడో వంతు యువ పోలీసులకు ఎన్‌డీఆర్‌ఎఫ్ తరహాలో శిక్షణివ్వాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా డీజీపీని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ నుంచి తక్షణ సాయం ఎందుకు అందడం లేదని ఆయన ప్రశ్నించారు. మనం (ప్రభుత్వం) పెట్టిన ఇండెంట్ ఆధారంగా వాళ్ల దగ్గర ఉన్న బలగాలను పంపుతారనీ, ఇందుకు సమయం పడుతుందని అధికారులు సీఎంకు వివరించారు. స్పందించిన రేవంత్ మన బెటాలియన్లలోని యువ పోలీసులకు ఎన్‌డీఆర్‌ఎఫ్ తరహాలో శిక్షణనివ్వాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (టీజీడీఆర్‌ఎఫ్)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఎక్విప్‌మెంట్ సమస్యగా ఉంటుందని అధికారులు తెలపగా.. ఎంత ఖర్చయినా ఫర్వాలేదనీ, వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. ఒడిశా, గుజరాత్‌లో అలా శిక్షణనిచ్చి బృందాలు ఏర్పాటు చేసుకున్నారని అధికారులు తెలపగా, అవసరమైతే అక్కడి విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆయా రాష్ట్రాల్లో అనుభవం ఉన్నవారితో శిక్షణ ఇప్పించాలని సీఎం సూచించారు. దానికోసం ఒక మాన్యువల్‌ను రూపొందించాలని కోరారు. ప్రతీ సీజన్ ముందు శిక్షణనిప్పించిన సిబ్బందితో రిహార్సల్స్ చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



## పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పారాలింపిక్స్‌లో భారత్ భారత్ స్వర్ణ పతకం సాధించింది. పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ ఎస్ఎల్3లో నితేశ్ కుమార్ పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. పారిస్ పారాలింపిక్స్‌లో భారత్‌కు ఇది రెండో స్వర్ణ పతకం కావడం విశేషం. మరోవైపు మహిళల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు లభించాయి. భారత షట్లర్ తులసిమతి మురుగేశన్ రజతం, మనీషా రామ్‌దాస్ కాంస్య పతకం గెలుచుకున్నారు. అంతేగాక పురుషుల డిస్కస్ త్రో ఎఫ్56 విభాగంలో యోగేశ్ కతునియా రజత పతకం సాధించాడు. పారిస్ క్రీడల్లో భారత్ ఇప్పటి వరకు 11 పతకాలు సాధించింది. కాగా, తొలిసారి పారాలింపిక్స్ బరిలో దిగిన నితేశ్ కుమార్ అసాధారణ ప్రతిభతో ఏకంగా స్వర్ణం సాధించి సత్తా చాటడు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో నితేశ్ 2114, 1821, 22321 తేడాతో డానియల్ బెతెల్ (బ్రిటన్)ను ఓడించాడు. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. తొలి గేమ్ ప్రారంభంలో నితేశ్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. అయితే కీలక సమయంలో నితేశ్ పుంజుకున్నాడు. అద్భుత ఆటతో బెతెల్‌ను హడలెత్తిస్తూ ముందుకు సాగాడు. ఇదే క్రమంలో సెట్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. కానీ రెండో గేమ్‌లో నితేశ్‌కు ప్రత్యర్థి బెతెల్ నుంచి గట్టి ప్రతిఘటన తప్పలేదు. బెతెల్ అసాధారణ పోరాట పటిమను కనబరుస్తూ నితేశ్ ఆధిపత్యాన్ని సమర్థంగా అడ్డుకున్నాడు. ఇదే క్రమంలో సెట్‌ను కూడా దక్కించుకున్నాడు. ఇక ఫలితాన్ని తేల్చే మూడో సెట్‌లో కూడా పోటీ నువ్వానేనా అన్నట్టు సాగింది. ఇటు నితేశ్ అటు బెతెల్ ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. దీంతో సెట్ టైబ్రేకర్‌కు వెళ్లక తప్పలేదు. అయితే ఇందులో చివరి వరకు నిలకడగా ఆడిన నితేశ్ సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి తన ఖాతాలో పసిడి పతకాన్ని జత చేసుకున్నాడు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
03-09-2024


## వైఎస్ఆర్‌కు ఘన నివాళులర్పించిన వైఎస్ఆర్ అభిమానులు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కేపిహెచ్ బి 3వ ఫేజ్ లో గల రయ్య గ్రౌండ్స్ వద్ద గాలి రెడ్డి, జివిఎల్ఎన్ రెడ్డి అద్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం టెంపుల్ బస్టాండ్ లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో పేదలకు పెద్ద పిటా వేయరని వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరికి అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు. పేదలకొరకై రాష్ట్రం అంతటా పాదయాత్ర చేసి ప్రజల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించారు. మహానేత వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, 2 రూపాయలకే కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచారని అన్నారు. సమకాలీన రాజకీయాల్లో ఆయన లోటు తీరనిది అని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సతీష్ రెడ్డి, చిన్న రెడ్డి, సుబ్బా రెడ్డి, అరవింద్ రెడ్డి, కాచిన్, సుబ్బు, శేషు సేన రెడ్డి, టీ రామిరెడ్డి, రామిరెడ్డి, వెంకట్, ఆది, శేషి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాంజయ్ రెడ్డి, సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, అంజి రెడ్డి, తిరుపతి మల్లి, కోటేశ్వర్ రావు, నాగి రెడ్డి, పివి సత్యనారాయణ, మోహన్, కృష్ణ, వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో 76శాతం బొగ్గు ఉత్పత్తి

### ఏరియా జీఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



ఏరియాలో ఆగస్టు మాసంలో 76శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ తెలిపారు. సోమవారం ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టు నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం గురించి వివరించారు. ఆగస్టు మాసంలో ఏరియాలోని కేకే 5 గని 77శాతం, కాసీపేట గని 65శాతం, కాసిపేట-2 గని 58 శాతం, శాంతిఖని గని 48శాతం,కేకే ఓసిపి 52శాతం, ఆర్కే ఓసిపి 162శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు. ఆగస్టు నెలలో భూగర్భ గనుల ద్వారా 64శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 80శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. వార్షిక లక్ష్యసాధనలో ఆగస్టు మాసం వరకు ఏరియా 80 శాతం లక్ష్యాన్ని సాధించిందన్నారు. ఏరియాలో ఆగస్టు మాసంలో 1.80 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయగా, రైలు మార్గం ద్వారా 42 రేకులతో 1.68 లక్షల టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 0.11 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని, అదేవిధంగా ఆగస్టు మాసంలో ఓసిపిలలో 13.48 ఎల్బిసిఎం ఓబి ని వెలికి తీయడం జరిగిందని వివరించారు. ఆగస్టు మాసంలో భారీ వర్షాలు ఉన్నప్పటికీ ఏరియాలోని ఆర్కేపి ఓసిపి గని మాత్రమే 162శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, ఆర్కేపి ఓసిపి గని అధికారులకు, సూపర్వైజర్లకు, ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఆర్కే ఓసిపి గనిని ఆదర్శంగా తీసుకొని, మిగిలిన గనులు సైతం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆగస్టు 2024 మాసంలో గత ఆగస్టు,2023 కన్నా అత్యంత అధికంగా వర్షాభావ ప్రభావం కలదని, దీంతో ఓసిపి గనులలో ఉత్పత్తి కుంటుపడిందని, దాదాపు 20 రోజులు వర్షాల ప్రభావంతో ఉత్పత్తి నష్టం జరిగిందని వివరించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా తమ విధులు నిర్వహిస్తూ, ఏరియాకు వంద శాతం రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఏరియాలో యువ కార్మికులు అధికంగా విధులకు గైర్హాజరు కావడంతో ఆ ప్రభావం ఉత్పత్తిపై చూపుతుందని, కార్మికుల హాజరు పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏరియాలో ఆర్కేపి ఓసిపి జీవిత కాలం మరో 3,4 నెలలు మాత్రమే కలదని, ఓసిపి జీవిత కాలాన్ని పెంచేందుకు ప్లానింగ్ అనుమతులు కోల్డ్ మినిస్టర్ కి పంపించడం జరిగిందన్నారు. ఆ అనుమతులు వచ్చిన వెంటనే అటవీ,ఇతర భూముల అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని, ఇదంతా పూర్తికావడానికి ఎడాదిన్నర కాలం పడుతుందని, అదేవిధంగా ఏరియాలోని కేకే 5 గనికి సైతం మరో నాలుగు సంవత్సరాలు మాత్రమే జీవితం కాలం ఉందని, దానిని సైతం ఓసీపీగా మార్చాలనే యోచనలో యాజమాన్యం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, డిజిఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, డిజిఎం ఐఇడి రాజన్న, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ మైత్రేయ బందు, డివైపిఎం, కమ్యూనికేషన్, సేవా కోఆర్డినేటింగ్ అధికారి ఎండి ఆసిఫ్, సివిల్ ఎస్సీ జయప్రకాష్ లు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి, వాటిని అమలు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకుడు సోత్కు సుదర్శన్, మండల సింగిల్ విండో చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు లు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, నేరుగా ప్రజల్లోకి వెళ్లి, దాదాపు 1500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజలు, రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటిగా ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం చేస్తానని మాట ఇచ్చి, ఆ మాటకు కట్టుబడి అధికారులకు రాగానే మొట్టమొదటిగా ఉచిత విద్య ఫైల్ పై సంతకం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆయన పరిపాలనలో రైతులకు ఉచితంగా విద్యుత్ అందించడంతో పాటు పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు,108,104 అంబులెన్సులు, రాజీవ్ గృహకల్ప, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహా నాయకుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహానేత వైఎస్సార్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, నేరువట్ల శ్రీనివాస్, కనకం రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, వడ్లూరి సునీల్ కుమార్, మాంతు రవి, పోల్ శ్రీనివాస్, ఎండి సజ్జు, కడలి శ్రీనివాస్, ఇసాక్, జావిద్, మొగిలి, రమేష్, బీరయ్య, సురేందర్, రాజు, శామ్యూల్, మాయా తిరుపతి, శ్రీనివాస్, రాజు, సది, మహేష్, వెంకన్న, రంజిత్, సాగర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జనసేన పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకుడు, మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆశాది సురేష్ కుమార్, హనుమంతు, కలువల అశోక్, రాము, బాల విగ్నేష్, యాదగిరి, రాజేంద్రప్రసాద్, సిరికొండ సతీష్, గిరి, కిరణ్, మర్రి ఐలయ్య, మురళి, వినయ్, గుషన్, విశాల్, ప్రవీణ్, అన్వేష్, వరుణ్, సాయి చంద్ర, కిరణ్, మహేష్, సాయి కృష్ణ, విగ్నేష్ లు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానం లేక అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు

### వయోజన విద్యా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




గ్రామీణ ప్రాంతాలలో అక్షరజ్ఞానం లేక నేటికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని పట్టణ ఎస్ఐఎస్ రాజశేఖర్ తెలిపారు. చెన్నైకి చెందిన లిటరసి ఇండియా ట్రస్ట్ ఆర్థిక భాగస్వామ్యంతో స్థానిక బెతేస్థ వాలంటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాలను పట్టణంలోని బెతేస్థ చర్చిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ హాజరై, కార్యక్రమానికి ప్రారంభించి, అనంతరం శిక్షణ పొందిన టీచర్లు, ప్రాజెక్టు అధికారులకు ప్రైమరీ,పలకలు, బ్లాక్ బోర్డులు, లైట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, అక్షర జ్ఞానం ఉంటే ఆరోగ్యం, పరిసరాలు, కుటుంబ జీవితంలో పెను మార్పులు చోటు చేసుకోగలవని తెలిపారు. అనంతరం బెతేస్థ వాలంటరీ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కే ఆనంద్ మాట్లాడుతూ, వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభమైన పది నెలలు లోపే శిక్షణ పొందుతున్న వారు తప్పక వయోజనులై, అనర్గళంగా చదవగలరని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధృవపత్రాలు సైతం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు ఏలియా, కోశాధికారి జే సాల్మన్, జాయింట్ కార్యదర్శి విజయ్ కుమార్, నెన్నల కాంగ్రెస్ నాయకుడు లావుడ్య రమేష్ లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు 20 లక్షలు గ్రాట్యుటీ చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో 2016 నుండి రిటైర్డ్ అయిన కార్మికులకు గ్రాట్యుటీ 20 లక్షలు చెల్లించాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ హైకోర్టు ప్రభుత్వ ఉద్యోగులకు జనవరి 2016 నుండి 20 లక్షలు గ్రాట్యుటీ ఇవ్వాలని తీర్పు ఇవ్వడం, అదేవిధంగా పార్లమెంటులో బిల్లు ఆమోదం పొంది, గెజిట్ వచ్చిన, దానిని సింగరేణిలో అమలు చేయడం లేదన్నారు. ఆ ఒప్పందం సింగరేణిలో అమ్ములు చేయకపోవడానికి ప్రధాన కారణం 2018 నుండి 20 లక్షలు గ్రాట్యుటీ చెల్లించేందుకు ఏఐటియుసి, బిఎంఎస్, సిఐటియు లు ఒప్పందంలో సంతకాలు చేయగా,హెచ్ఎంఎస్ మాత్రం సంతకాలు చేయ లేదని గుర్తు చేశారు. అయినప్పటికీ డబ్ల్యూసిఎల్ లో ఇప్పటికే 20 లక్షల గ్రాట్యుటీ ఇప్పించడం జరిగిందన్నారు. సింగరేణిలో సైతం గ్రాట్యుటీ కంట్రోలింగ్ అథారిటీ ద్వారా 2016 నుండి డిల్లీ హైకోర్టు సూచన మేరకు 20 లక్షల గ్రాట్యుటీ ఇప్పించడానికి హెచ్ఎంఎస్ ప్రయత్నం చేస్తుందని తెలిపారు. 2016 నుండి 20 లక్షల గ్రాట్యుటీ రాని రిటైర్డ్ కార్మికులు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది సుదర్శన్, యాకూబ్, చొప్పరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### డ్రగ్స్ రహిత సమాజం కొరకు సామాజిక సంస్థలు కృషి చేయాలి

### రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ సూచించారు. తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారంలో పట్టణంలోని పోలీస్ స్టేషన్లో డ్రగ్స్ వ్యతిరేక వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలైయ్యే మత్తు పదార్థాల అలవాట్లు యువత పాలిట శాపంగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనమవుతుందని తెలిపారు. డ్రగ్స్ వ్యసనాలను బానిసలై కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువత వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కొరకు సామాజిక సంస్థలు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కలిగేలా వాల్ పోస్టర్ విడుదల చేసిన టిబిఎస్ఎస్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, న్యాయవాది రాజలింగు మోతే, సభ్యులు కడమంచి సాయి, వేల్పుల వెంకటస్వామి, బాబురావు, మర్రి స్వామి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి


గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ గర్జన సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర రావు, నాయకుడు మనోహర్ లు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు 42 శాతాన్ని పెంచుతామని హామీ ఇవ్వడంతో పాటు తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందని, కాంగ్రెస్ హామీతో బీసీల మద్దతు తో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, జనవరి 13న సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఢిల్లీలో రాహుల్ గాంధీని, రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి, తక్షణమే సమగ్ర కుల గణన చేపట్టాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కుల గణనపై తీర్మానం చేసి, అనంతరం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కుల గణన బిల్లు పెట్టి, ఏకగ్రీవ తీర్మానం చేశారని తీర్మానం చేసి, జీవో నెంబర్ 26 ను విడుదల చేయడంతో పాటు 150 కోట్ల బడ్జెట్ ను సైతం కేటాయించడం జరిగిందని, ఇంతలోనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియకు బ్రేక్ పడిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కుల గణన నిర్వహిస్తామని ఆశించినప్పటికీ, ఆ విధంగా నిర్వహించకుండా, కుల గణనకు ప్రక్రియకు సమయం పడుతుందని గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డొంక తిరుగుడు మాటలు చెబుతుందని విమర్శించారు. 13 కోట్ల జనాభా ఉన్న బీహార్ రాష్ట్రంలో నెలరోజుల్లో కుల గణన చేస్తే, నాలుగు కోట్ల జనాభా ఉన్న తెలంగాణకు 15 రోజులు సరిపోవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఏరు దాటాక ముందు ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడ మల్లన్న అన్న చందంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఇండియా కూటమి ఏర్పాటు చేసి, సమగ్ర కుల గణన ఏజెంట్ అని ప్రకటించి, దేశవ్యాప్తంగా ఆ అంశాన్ని తీసుకువెళ్తుంటే, రాష్ట్రంలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం అంటే కాంగ్రెస్ విధానానికి, నిర్ణయానికి పూర్తిగా వ్యతిరేకించడమవుతుందని తెలిపారు. వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరచాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా, జన్నారం, మంచిర్యాల మండలల నాయకులు పాల్గొన్నారు.

## వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి..

## ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఉమ్మడి రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ మహానేత స్వర్గీయ డాక్టర్ వై.యస్ .రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం బాన్సువాడ నియోజకవర్గం లోని ఆయన స్వగృహంలో వై.ఎస్.ఆర్. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి



. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
03-09-2024



# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జనసేన పార్టీ అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గం లోని డివిజన్ లలో జెండా ఆవిష్కరణలు , కేక్ కటింగ్ లు పేదలకు చీరలు , దుప్పట్ల పంపిణీ , రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎన్నో వడుదుడ ుగులు పడుతూ సొంత ధనముతో పార్టీని నడిపించి ప్రజా సేవలు చేసి ప్రజలకు చేరువై ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్ట మొదటి పుట్టినరోజు చేసుకుంటున్న సందర్భంగా తన తరపున కూకట్ పల్లి నియోజ కవర్గ జనసైనికులు, వీరమహిళలు తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్లు, పలు డివిజన్ ప్రెసిడెంట్లు, జన సైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడలోని ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ స్వామి తెలిపారు. ఇంగ్లీష్ 3, తెలుగు 1, ఎకనామిక్స్ ఒకటి ,హిస్టరీ ఒకటి ,పొలిటికల్ సైన్స్ 1, కామర్స్ ఒకటి, పోస్టుల ను భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత కోర్సుల్లో పీజీ చేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# కార్మికులకు వెంటనే 35 శాతం లాభాల వాటా చెల్లించాలి





## టిబిజికేఎస్ ఆధ్వర్యంలో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24లో వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ నాయకుడు జే రవీందర్ లు డిమాండ్ చేశారు. యూనియన్ ఆదేశాల మేరకు సోమవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో టిబిజికేఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, సింగరేణి అధికారులకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గని పై కేంద్ర కమిటీ నాయకుడు జే రవీందర్ ద్వార సమావేశం నిర్వహించి, గని మేనేజర్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేయగా, ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ద్వార సమావేశం నిర్వ హించి, గని మేనేజర్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ, సింగరేణిలో టిబిజికేఎస్ హయాంలో లాభాల వాటా జూన్ నెలలో ప్రకటించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని గుర్తు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజ మాన్యం, గెలిచిన కార్మిక సంఘాలు ఆలస్యం చేయకుండా కార్మికులకు లాభాల వాటా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో సొంతింటి కల నెరవేరుస్తామని కార్మి కులకు హామీ ఇచ్చి , కార్మిక సమస్యలు పరిష్కరించమంటే కుంటి సాకులతో గెలిచిన సంఘాలు జారుకుంటున్నాయని విమర్శించారు. సేఫ్టీ కమిటీ సమావేశాలకు, ఇతర సమావేశలకు హాజరు అయ్యేటప్పుడు గుర్తింపు పత్రం గుర్తు రావడంలేదా అని ప్రశ్నించారు. దీర్ఘకాల సమస్యలు, పని ఒత్తిడిలో కార్మికులకు గాయాలు అవ్వడం, వీటన్నిటి పైన గెలిచిన సంఘాలు సమాధానం చెప్పాలన్నారు. కార్మికులకు వెన్నంటి ఉండే యూనియన్ టీబీజీకేఎస్ అని, రాబోయే కాలంలో కార్మికుల్లో కచ్చితంగా కార్మికులు గ్రహిస్తారని తెలిపారు. రాబోయే కాలంలో టీబీజీకే చేరేందుకు కార్మికులు ఆసక్తితో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాసిపేట 2 గనిపై ఐఎన్టీయూసీ యూనియన్ నుండి ఎలక్ట్రిషన్ ప్రభాకర్ టిబిజికేఎస్ లో చేరగా, ఆయనకు మేడిపల్లి సంపత్ యూనియన్ కండువా కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేకే 5 గని యాజమాన్య పక్షపాత ధోరణి సరికాదు





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

కార్మిక సంఘాలపై సింగరేణి ఏరియాలోని కేకే 5 గని యాజమాన్య పక్షపాత ధోరణి సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గనిపై సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించగా, ఆ సమావేశాన్ని ఆటంక పరిచేందుకు నిరంతరం మైక్ పెట్టి, ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. సోమవారం వేరే యూనియన్ ద్వార సమావేశం నిర్వహిస్తే, వారికి మాత్రం మైక్ వెయ్యకుండా, అనుకూలంగా, మద్దతు పలుకుతున్న కేకే 5 గని యాజమాన్య విధానం సరైనది కాదన్నారు. సింగరేణి అధికారులు కోడ్ ఆఫ్ డిస్పిన్ పాటిస్తూ, అందరికీ ఒకే రకంగా నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని సూచించారు. లేకపోతే కార్మికులే అధికారులను, యాజ మాన్యాన్ని నిలదీయక తప్పదని స్పష్టం చేశారు. ప్రధానంగా గెలిచిన సంఘాలు ఇప్పటివరకు గుర్తింపు పత్రం తీసుకోకుండా కాలయాపన చేస్తూ, వేరే యూనియన్ సమావేశాలు పెట్టుకోకుండా అడ్డుపడడం, కొన్ని యూనియన్లకు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని, ఈ పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఇప్పటికైనా కార్మిక సంఘాల సమావేశాలకు ఇబ్బందులు కలిగించే విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని, ఒక సంఘానికి ఏకపక్ష పద్ధతులలో చూడకూడదన్నారు. కార్మికుల సమస్యలను నిరంతరంగా నెరవేర్చే విధంగా సిఐటియు ఒత్తిడి తెచ్చే ప్రయత్నం జరుగుతుంటే, దానిని అడ్డుకునే పద్ధతులు సరైనవి కావని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం అన్ని సంఘాలను ఒకే రకంగా చూసే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ విషయంపై స్థానిక ఏరియా జిఎం, ఏరియా పర్సనల్ మేనేజర్ విచారణ నిర్వహించి, తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థి రక్షిత మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి



వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ముట్టడించిన విద్యార్థి సంఘాలు, ఉద్రిక్తత, నాయకుల అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి రక్షిత మృతిపై సీబీఐతో దర్యాప్తు చేయాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యుఎస్ఎఫ్ఐ కార్యదర్శి పెద్ది సూరి డిమాండ్ చేశారు.విద్యార్థి మృతిపై విచారణ జరిపించి, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వద్ద పిడిఎస్యు ,యుఎస్ఎఫ్ఐ, బిఎస్పి, ఏఐపిఎస్యు, పివైఎల్ల విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వ హించారు. పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకులు తోపులాట జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి వర్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పి డిఎస్యు ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యుఎస్ఎఫ్ఐ సూరి మాట్లాడుతూ శనివారం అనుమానస్పద స్థితిలో హాస్టల్ బాత్రూంలో చనిపోయిన విద్యార్థి రక్షిత మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, విద్యార్థి రక్షిత చనిపోయే ముందు సీసీ కెమెరాలు అదే సమయంలో పనిచేయకపోవడం, కుటుంబ సభ్యులు రాకముందే అమ్మాయి మృతదేహాన్ని హు టాహుటిన హాస్పిటల్‌కు తరలించడం చూస్తుంటే పోలీసులు అధ్యాపకులు కలిసి లోపాయికారీ ఒప్పందానికి పాల్పడ్డట్టు అనుమానాలు వస్తున్నాయి .మృతి చెందిన విషయాన్ని కుటుంబానికి తప్ప బయటకు పొక్కకుండా ప్రయత్నాలు చేశారని,నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని , ఘటనకు నైతిక బాధ్యులైనప్రిన్సిపాల్ వార్డెన్ పై చర్యలు చేపట్టాలి .చనిపోయిన అమ్మాయి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు నడిపింటి కార్తీక్, పిడిఎస్యు నాయకులు దేవిక , సాయినాథ్, ఏఐపిఎస్యు నాయకులు సాయికుమార్ , యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు మహేష్, పివైఎల్ నాయకులు సుధాకర్ బి.ఎస్.పి నాయకులు శ్యామ్, ఇందుర్ సాయిలు, గౌతమ్, తదితరులు, పాల్గొన్నారు.

# గత మూడు రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు



## బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించిన బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో సోమవారం పర్యటించి ప్రజలకు ఎటువంటి అసౌక ర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలి. నదులు, వాగులు, చెరువులు, కల్వ ర్టులు, బ్రిడ్జిలదగ్గరకు వెళ్ళవద్దు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి. కరంటు స్తంభాలు, వైర్లను ముట్టు కోవద్దు. చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు అని ప్రజలకు సూచించారు. వెంట మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# బోర్లం గ్రామస్వయంభు శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో చివరి శ్రావణ సోమవారం



అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన యూత్ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో శ్రావణ సోమవారం ఉత్సవాలు ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన బోర్లంగ్రామస్తులు గ్రామ పెద్దలు,యువకులు ప్రత్యేక అభిషేకం,పూజలు చేయడం జరిగింది. బోర్లం బసవేశ్వరుని ఆశీర్వాదంతోగ్రామప్రజలుఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ,పాడి పంటలతో ప్రజలందరూ బాగుండాలని ఆది బసవేశ్వరుని వేడుకోవడంజరిగింది.ఈకార్యక్రమంలో ఆలయగర్భగుడి పూజారి శ్రీధర్ మహారాజ్, పెద్దపపట్లోళ్ల దేవేందర్ రెడ్డి( మలిదశ ఉద్య ఫోరంమబాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు) బసిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ,ఇట్రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ జంగం నర్సింలు గాండ్లఅనిల్ కుమార్ ,మంద సాయికృష్ణ,మద్ది శంభు ,మందకిరణ్ ,మందగణేష్, బింగిరమేష్, గాండ్ల జ్ఞానేశ్వర్, గుజ్జరిరంజిత్ కుమార్, మంద సాయిలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

## నివాళి అర్పించిన బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్దప్పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

మహానేత స్వర్గీయ డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్ద పట్లోలశ్రావణి దేవేందర్ రెడ్డి (మలిదశ ఉ ద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారులు బాన్సువాడ). అనంతరం ఆయన పరిపాలనలో రాష్ట్రానికి చేసిన సేవలు గురించి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాల గురించి గుర్తుచేసుకొని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# నాడు అజ్ఞాతవాసి..నేడు ఆధ్యాత్మిక వాసి మావురం శ్రీకాంత్



విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఓవైపు దైవ చింతన మరోవైపు ప్రజా చింతన ఓవైపు ప్రజాసమీక్షలు మరోవైపు ప్రజా సమస్యలు టిడిపికి చరిత్ర చూడని విజయం ఇచ్చిన పవన్ 21 సీట్లు, రెండు ఎంపీ స్థానాలు, మేటర్ కాదు ఇక్కడ తెగింపుతో విజయాన్ని ఇంటి గడపకే తీసుకొచ్చిన పవన్ ఓర్పు ,సహనం, త్యాగం, వ్యూహం, ఇదే పవన్ ఆయుధాలు అన్న వదిలేసిన బాణం రాజకీయ రణరంగంలోకి పవన్ ఎక్కడ నెగ్గాలో కాదు, ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే. పవన్ కళ్యాణ్ అంటూ తెలంగాణ స్టూడెం ట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ అభిమానులకు భారతదేశ యువకులకు మీరు ఒక ఇన్స్పిరేషన్ నీ పదేళ్ల కష్టానికి ఎవరికి అందని సక్సెస్ 100% స్ట్రైక్ రేట్ సాధించిన భారత దేశ మొదటి పొలిటికల్ పార్టీ జనసేన రాబోయే రోజుల్లో తెలంగాణ కూడా మీరే కచ్చితంగా సీఎం కావాలంటూ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బొడ్డెమ్మ పండుగ సంబరాల మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



హైదరాబాద్ లో సోమవారం తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సాక్షేమ సంఘం అధ్వర్యంలో రవీంద్ర భారతి లో వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవించే మున్నూరు కాపు ఎడ్లను పూజిస్తూ చేసుకునే ఎడ్ల పొలాల మాస పండుగ బొడ్డెమ్మ పండుగ సంబరాలకు శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్నతో హాజరైన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్రాజ్ . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల తోపాటు తదితర మున్నూరు కాపు ముద్దుబిడ్డలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
03-09-2024


## సోమలింగేశ్వర ఆలయం వద్ద పోచారం కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో అన్నప్రసాద వితరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణానికి అతి సమీపంలో ఉన్న దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ సోమలింగేశ్వర ఆలయం వద్ద సోమవారం శ్రావణమాసం చివరి సోమవారం అమావాస్య కావడంతో భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని పోచారం కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో చేపట్టారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి సోమవారం పోచారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టడం గత కొన్ని సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుంది. ఆలయ ధర్మకర్తలు పోచారం శంభు రెడ్డి పోచారం సురేందర్ రెడ్డి లు దగ్గరుండి అన్న ప్రసాద వితరణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసారి వర్షం పడడంతో భక్తులకు కొద్దిగా తగ్గిన ప్రతిసారి 15 నుండి 21 క్వింటాళ్ల వరకు బియ్యం ఉడుకుతుందని తెలిపారు. ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి ప్రత్యేక కృషితో అతి పురాతనమైన సోమలింగేశ్వర ఆలయం నూతన హంగు లు అలవర్చుకుంది. దాన్ని స్థితి గతిని మార్చేసి ఆధునిక ఆలయంగా మార్చడంలో ప్రత్యేక కృషి చేశారు. ఆయన పనితీరు పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ప్పటికీ పోచారం కుటుంబ సభ్యుల ప్రత్యేక కృషితో సోమలింగేశ్వర ఆలయం రూపురేఖలు మారాయని భక్తులు చర్చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లు పోచారం శంబురెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, భారీ సంఖ్యలో హాజరై ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకొని, అన్నప్రసాదాన్ని స్వీకరించి, సోమలింగేశ్వర కృపకు పాత్రులయ్యారు.

## సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నప్రసాద వితరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర ఆలయం లో శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకొని ఆలయంలో పూజారి మతం సంగమేశ్వరప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చన చేశారు. పవిత్రమైన శ్రావణమాసంలో చివరి సోమవారం రోజున ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున మూడు గంటల నుండి సాయంత్రం వరకు శివునికి అభిషేకాలు జరుగుతూనే ఉన్నాయి. పవిత్రమైన శ్రావణమాసంలో ప్రతి సోమవారం ఉదయం 3 గంటల నుండి సంధ్య వేళ వరకు పూజలు జరుగుతూనే ఉంటాయని పూజారి మతంసంగమేశ్వరప్పపేర్కొన్నారు .మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులయ్యారు.

## పిడుగుపాటుకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండలం బొప్పాస్ పల్లి గ్రామానికి చెందిన జిమ్యా నాయక్ (65 )శనివారం పిడుగు పాటుకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిజాంబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చిమ్య నాయక్ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చెరువులలో చేప పిల్లల విడుదల




టైమ్స్ ఆఫ్ వార్త-నిజాంపేట్ ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంలో ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ శివారులో గల రెండు చెరువులు ఎనిమిది కుంటలలో 30 వేల చేప పిల్లలు పోయడం జరిగింది. ఈ సందర్భంగా చల్మెడ ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా చెరువులు నిండడంతో అన్ని చెరువులలో చేప పిల్లల పోయడం జరిగిందని చప్పడకుంట శిఖం, కుమ్మరి కుంట శిఖం, దేవుని కుంట శిఖము, సోమయ్య చెరువు శిఖము, పటేల్ కుంట శిఖము, మల్లు కుంట శిఖము, బ్రాహ్మణుల చెరువు శిఖము, మోతుకుంట శిఖము, మేడికుంట శిఖము భూరాజు గాని కుంట శిఖము , అన్ని కుంటలలో కలిసి రెండు చెరువులలో కలిసి చల్మెడ గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులందరూ చెరువుల దగ్గర చేరుకొని అన్ని కుంటలు చెరువులలో కలిసి 30 వేల చేప పిల్లలను పోయడం జరిగిందని తెలిపారు

# వరద నష్టాన్ని ప్రభుత్వానికి వెంటనే అందజేస్తున్నాం



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

భారీ వర్షాలకు జిల్లాలో వరద నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణనష్టం, పంట నష్టం, శాఖల వారీగా జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వలన వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 165 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని, పంచాయతీరాజ్ 09 రోడ్లు ,ఆర్ అండ్ బి-11 రోడ్లు దెబ్బతిన్నాయని నివేదికలు అందజేశారని చెప్పారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ఒక చెరువు, ఒక కెనాల్ బ్రి చ్ అయినట్లు తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు (07) పాక్షికంగా దెబ్బతిన్నాయని విద్యాశాఖ అంచనా వేశారని చెప్పారు. పాపన్నపేట మండలం కొంపెల్లి గ్రామంలో ఒక పశు మృతి చెందిందని జిల్లాలో 223 ఇండ్లు పాక్షికంగ దెబ్బతిన్నట్లు అంచనా వేశామని చెప్పారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని , ఆర్డబ్ల్యూఎస్ విభాగం ద్వారా సురక్షితమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ సెక్రటరీలు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని సంబంధిత జడ్పీ సీఈవో, డిపిఓ ను ఆదేశించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో ఎల్లయ్య జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి శ్రీరామ్ ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాల వారీగా సరస్సుల వివరాలు ప్రతిపాదనలు సమర్పించాలి



హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అదన కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ అఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

హెచ్ఎండిఏ పరిధిలో ప్రిలిమినరీ, ఫైనల్ నోటిఫికేషన్ జిల్లాల వారీగా సరస్సుల వివరాల ప్రతిపాదనలు సమర్పించాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో సరస్సులకు సంబంధించి ప్రిలిమినరీ ఫైనల్ నోటిఫికేషన్ మనోరబాద్ ,తుఫాన్, నర్సాపూర్, శివంపేట్ మండలాల్లో సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిర్దేశిత గడువు తేదీలోగా అందజేస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో ఫిర్యాదుల స్వీకరించినా



మెదక్ జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.ఏ.ఎస్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

సోమవారం రోజున మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోజిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

## జిట్టా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అన్నారం షరీఫ్ దర్గాలో ప్రార్థనలు

### జిట్టా అభిమానులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన మహమ్మద్ అబ్దుల్ రావుఫ్

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్ట బాల కృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థనలు నిర్వహించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు కానీ ఈరోజు ఆయన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందడం చాలా బాధాకరమని బాలకృష్ణారెడ్డి అభిమానులుగా ఎంతో భావోద్వేగానికి లోనవుతున్నామని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన (ఫాతేహా)చేశామని తెలిపారు. అనంతరం భక్తులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డెడ్ బాడీని వెంటనే తెప్పిస్తా..

### మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి




మెదక్ జిల్లా మెదక్ జిల్లా మండలానికి చెందిన తిమ్మక్క పల్లి గ్రామానికి చెందిన రాట్ల సూర్య అనే వ్యక్తి ఆగస్టు 6వ తేదీన దుబాయ్ కి బ్రతుకుతెరువు గురించి వెళ్లడం జరిగింది ఇతను నాలుగు రోజుల క్రితం మరణించాడు అని వార్త ఏజెంట్ ద్వారా తెలిసింది ఇతని డెడ్ బాడీని దుబాయ్ నుండి స్వస్థలానికి తెప్పించడానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారి తో చర్చించడం జరిగింది .వారు స్పందిస్తూ డెడ్ బాడీని త్వరలోనే తెప్పిస్తాను అని చెప్పి భారత రాయబార సంస్థకు మాట్లాడడం జరిగింది ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది ఇందులో స్థానిక మాజీ సర్పంచ్ ఎలక్షన్ రెడ్డి గారు మరియు తండావాసులు కలిశారు

## జడిగే స్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం

### పరామర్శించి ఆదుకుంటానని మాట ఇచ్చిన మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో డైమండ్ యూత్ అధ్యక్షుడు జడిగే స్వామి తండ్రి జడిగే కిష్టయ్య గారు మరణించాడు అనీ తెలుస్కొని పార్థివ దేహానికి పులమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20000 ఆర్థిక సహాయం చేసిన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత ముద్దసాని కిరణ్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ బిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ బిక్షపతి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఉప సర్పంచ్ నరసింహ మరియు డైమండ్ యూత్ సభ్యులు పాల్గొన్నారులి

## గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నారాయణపురం సర్పంచ్ గా సేవలందించడానికి సిద్ధం

### దూసరి వెంకటేశం గౌడ్,జిల్లా బీసీ నాయకుడు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



గజం శ్రవణ్ రిపోర్టర్ : సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నారాయణపురం సర్పంచ్గా సేవలందిస్తానంటున్న దూసరి వెంకటేశం గౌడ్. నారాయణపురం గుండ్లమెట్ట కాలనీలో నివాసముంటున్న వెంకటేష్ గౌడ్,గత 25 సంవత్సరాలుగా నారాయణపురం రాజకీయాల్లో తనదైన శైలిలో గుర్తింపు పొందిన వ్యక్తి,నారాయణపురం గ్రామ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయంగా,ఎంతోమంది వ్యక్తులకు ఉపాధిని అందించారు.ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎలక్షన్లలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అన్నాడు.మరి గ్రామ ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.ఈ కార్యక్రమంలో ఆయన వ్యక్తిగత అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నారాయణపురం సర్పంచ్ గా సేవలందించడానికి సిద్ధం

### ఏపూరి మహేష్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నారాయ ణపురం సర్పంచ్ గా సేవలందిస్తానంటున్న ఏపూరి మహేష్. నారాయణపురం లో గత 15 స ంవత్సరాలుగా నారాయణపురం రాజకీయాల్లో తనదైన శైలిలో గుర్తింపు పొందిన వ్యక్తి, గత పాలకుల సేవలందించకపోవడంతో. గ్రామ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అ ందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయంగా, ఎంతోమంది వ్యక్తులకు ఉపా ధిని అందించారు.ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎలక్షన్లలో తన అదృష్టాన్ని పరీక్షిం చుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అన్నాడు.మరి గ్రామ ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.ఈ కార్యక్రమంలో ఆయన వ్యక్తిగత అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (03-09-2024)ma_times of varha main (13-2).qxd 9/3/2024 7:07 AM Page 5



# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్, సీపీ





**సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలి**

**ప్రాణ నష్టం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం**

**పరిస్థితి అదుపులోనే ఉంది.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. కలెక్టర్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణలోని భారీ ప్రాజెక్టులలో ఒకటైన నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టుకు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.00 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1088.8 అడుగులు, 72.6 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుంచి ప్రస్తుతం 2 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 40 ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి లక్షా 63 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ కు వివరించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నామని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లో కు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతున్నామని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుంచి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో వాహనాల రాకపోకలను దారి మళ్లించామన్నారు. ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. అక్కడక్కడా పురాతనమైన 32 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, జిల్లాలో ఇంతవరకు ఎక్కడ కూడా పంటనష్టం వంటివి జరగలేదని వెల్లడించారు. ముందస్తుగానే మూడు చోట్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎస్సారెస్పీ ఎస్.ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త - నాంపల్లి

జిల్లా వైద్యాధికారి నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఇందులో భాగంగా సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు అవగాహన కల్పించారు.గ్రామస్థాయి నుంచి ప్రతి పల్లెలో జరం సర్వే విస్తృతంగా నిర్వహించాలని తెలియజేశారు.సీజనల్ జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజ్రత్,డాక్టర్ తరుణ్,ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి

**యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి**

**భారీ వర్షాలపై కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపీ అర్వింద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల కలెక్టర్లకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి లేఖ రాసారు. లేఖలో జిల్లాలో ఇప్పటికే పనిచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 40 గేట్లు తెరిచినందున మత్సకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కనీస సౌకర్యాలు అందజేయాలని కోరారు. మరోవైపు ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన కోరారు. వ్యవసాయ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్సకారులు, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే భారతీయ జనతా పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## చట్టం ఎడిటర్ సిరిగాధ ప్రసాద్ కు “కలం యోధ” అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రముఖ చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాధ ప్రసాద్ కు కలం యోధ అవార్డు దక్కింది. నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సంగీత్ కల్చరర్స్ అకాడమీ వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్ర మాలు, అవార్డుల ప్రధానోత్సవం ఉత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అవార్డులను ప్రధానం చేశారు. అయితే చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాధ ప్రసాద్ కు కలం యోధ అవార్డును విశిష్ట అతిథులు ప్రముఖ సినీనటి ఎస్తర్ నోరోన్హా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత కాసర్ల శ్యామ్, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ అమెరికా వాణి గడ్డం, మున్సిపల్ కమిషనర్ మకరంద్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, నిజామాబాద్ డిఆర్డిఓ సాయి గౌడ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్, నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, సంగీత్ కల్చరల్ అకాడమీ నిర్వాహకులు, గాయని గాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## బోధన్ లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి, మొక్కలను నాటారు. ముందుగా పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని బెల్లాల్ గ్రామంలో ఇళ్ళు కూలీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉంటున్న భాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పవన్ శివ, ఉపాధ్యక్షులు రమేష్ దాస్, ప్రధాన కార్యదర్శి బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, కార్మిక విభాగం అధ్యక్షుడు వేణు, సోషల్ మీడియా కన్వీనర్ షేక్ మొహమ్మద్, కృష్ణ, అనిల్, షాదుల్, వరుణ్, లక్ష్మణ్, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి చెక్కు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పీఎం జేజేబీవై పథకం కింద రూ.350 వార్షిక ప్రీమియం చెల్లించిన ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బ్యాంక్ ఖాతాదారుడు గుంజరి సాయిలు ఇటీవల మృతి చెందాడు.ఈక్రమంలో పీఎం జేజేబీవై ఇన్సూరెన్స్ రూ. 2 లక్షల మొత్తం చెక్కును మృతుని భార్య గుంజరి గోదావరికి సోమవారం బ్యాంక్ మేనేజర్ సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ..ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం (పీఎం జేజేబీవై) ద్వారా ప్రతి ఒక్కరికీ జీవిత బీమా లభిస్తుందని.ఇది సామాన్యులకు అందుబాటులో ఉండే పథకమని బ్యాంకుల ద్వారా ప్రతి ఏటా రెన్యువల్ చేసుకొని 18నుంచి 50ఏళ్ల వయసు కలిగి, బ్యాంకులో ఖాతా ఉన్నవారు ఈ పథకానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.

## భాదితులకు 50కేజీల బియ్యం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి బోధన్ మండలం ఊట్పల్లి గ్రామంలోని షేక్ సిరాజుద్దీన్ ఇల్లు కూలిపోయింది. స్థానికులతో సమాచారం అందుకున్న బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ప్రతినిధులు బస్వేశ్వర్ రావు, వై.శ్రీనివాస్, ఉమేష్ షిండేలు సోమవారం ఊట్పల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ప్రతినిధులకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు భాదితులు కృతజ్ఞతలు తెలిపారు.

## హంగర్గా గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**మంజీరా పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మంజీరా పరివాహక ప్రాంతమైన బోధన్ మండలంలోని హంగర్గా గ్రామాన్ని ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి సోమవారం బోధన్ తహసీల్దార్ విఠల్ సందర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ నుండి దిగువకు వరద నీరు పోటెత్తడంతో మంజీరా పరివాహక ప్రాంత గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద నీటితో ముంపునకు గురయ్యే స్థానిక కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వసతులు సమకూర్చాలని స్థానిక పంచాయతీ కార్యదర్శికి వారు సూచించారు. రూరల్ సీఐ కోల నరేష్, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి ఉన్నారు.

## సోమవారం అమావాస్య సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సోమవారం అమావాస్య సందర్భంగా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఆలయం వద్ద గల అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించి లక్ష్మీ సమేత నరసింహస్వామిని,శివాలయంలో లింగేశ్వరుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రోజు వచ్చే అమావాస్యను సోమతి అమావాస్య లేదా మౌని అమావాస్య లేదా శని అమావాస్య అని అంటారని,ఈరోజు రావిచెట్టును పూజించడం ద్వారా రావిచెట్టులో ఎల్లప్పుడూ కొలువుదీరి ఉండే బ్రహ్మ, విష్ణు,మహేశ్వరులను పూజించినట్లు అవుతుందని, అలాగే రావిచెట్టుకు 108 సార్లు ప్రదక్షిణలు చేసి పేదవారికి లేదా పశుపక్షాదులు సంతృప్తి చెందేందుకు తినడానికి ఆహారం అందించిన వారికి గ్రహ బాధలు నివారించబడి వారు కోరిన కోరికలు తీరుతాయని పురోహితులు తెలిపారు.

## సీసీ డ్రైనేజిల నిర్మాణానికి సర్వే చేపట్టిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



గ్రామాలలో గల ఎస్సీ కాలనీలలో సీసీ డ్రైన్ల నిర్మాణం చేపట్టెందుకు తగు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించిన నేపథ్యంలో సోమవారం బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఏఈ లిఖిత సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శీల శంకర్, సురేష్ పటేల్, అల్లే రమేష్, మైదాపు రాజు, రవి, విజయ్ పటేల్, సయ్యద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డీడబ్ల్యూఓ రసూల్ బీ, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలాల అమావాస్య

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో పొలాల అమావాస్య పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. బసవన్నలను అందంగా ముస్తాబు చేశారు. డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపుగా పట్టణంలోని నర్సీ రోడ్డు లో గల మారుతి మందిరంకి తీసుకెళ్లి అర్చకులు ప్రవీణ్ శర్మ చేత పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. నైవేద్యం సమర్పించారు. అనంతరం డప్పు వాయిద్యాలతో రైతులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఇళ్లకు తీసుకెళ్లి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.

TIMES OF VARTHA (03-09-2024)ma_times of varha main (13-2).qxd 9/3/2024 7:07 AM Page 6



## మాక్లూర్ సొసైటీ సభ్యులకు చెక్కులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ సొసైటీ సభ్యులకు, సొసైటీ ఛైర్మెన్ మంజూరైన చెక్కులను అందించారు.ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం మాక్లూర్ నందు, మొదటి విడుతలో రుణమాఫీ ఇయిన సభ్యులకు, తిరిగి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను 54 మందికి, 41 లక్షల 46 వేల రూపాయలను, మాక్లూర్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్ సోమవారం అందించారు. ఈ సందర్భముగా ఛైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వం మాటప్రకారం రుణమాఫీ చేసి, తిరిగి అన్నదాతకు రుణం అందిస్తున్నదన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, ఎల్లప్పుడూ కర్షకులకు అండగా యుంటుందన్నారు. కార్యక్రమములో ఛైర్మెన్ తోపాటు ఉపాధ్యక్షులు గుండారం శేఖర్, సెక్రెట్రి బి.ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో అలీసాగర్ రిజర్వాయర్ గేట్ ఎత్తివేత





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలోని చెరువులు, కుంటలు, వాగులు, పొంగిపొర్లుతున్నాయి.దీంతో మండలంలో నూతన జలకళ సంతరించుకుంది.అలీసాగర్ రిజర్వాయర్ లోకి 1300 క్యూసెక్కుల భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలీసాగర్ జలాశయ నీటిమట్టం గరిష్ట స్థాయి దగ్గరికి చేరుకుంది, దీంతో జలాశయంలోకి నీటి ఇన్ ఫ్లో పెరగడంతో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమై అలీ సాగర్ జలాశయం ఒక గేటును సోమవారం ఎత్తివేసి 700 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు బ్రాహ్మణపల్లి చెరువులోకి చేరి అటు నుండి రెంజల్ మండలంలోని మొండి వాగు ద్వారా గోదావరి నదిలోకి వెళుతుందని ఇరిగేషన్ డీఈ లోక్య నాయక్ తెలిపారు.

వరద నీటి ఇన్ ఫ్లో ఉన్నంత వరకు గేటు ఎత్తివేసి ఉంటాయని ఇన్ ఫ్లో తగ్గిన తర్వాత గేట్లని మూసివేస్తా మన్నారు.అలాగే జానకంపేట్ అశోక్ సాగర్ చెరువులోకి భారీగా వరదనీరు చేరడంతో జలాశయం నిండుకుండలా దర్శనమిస్తూ వాహనదారులను, ప్రయాణికుల ను ఆకర్షిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయని దీంతో రబీతో పాటు ఖరీఫ్ పంటలకు సాగు నీటికి డోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే మండలంలోని పలు గ్రామాలలో వాగులు వంకలు పొంగి పొర్లడంతో సమీప పంటపొలాల్లోకి వరదనీరు చేరుకొంటున్నాయి. ఏది ఏమైనా గతంలో ఎప్పుడూ కురవనంత వర్షాలు కురవడంతో సాగు మరియు సాగునీటి కొరత ఉండదని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డీఈ లోక్యా నాయక్ తో పాటు ఏసీపీ శ్రీనివాస్, సిఐ, ఇరిగేషన్ ఏఈ రాజ్యలక్ష్మి, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా ఎడ్లపొలాల అమావాస్య



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం ఎడ్ల పొలాల అమావాస్య పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా బసవన్నలను అందంగా అలకరించి ఊరేగింపుగా వెళ్లి గ్రామాల్లో గల హనుమాన్ ఆలయం చుట్టూ రైతులు ఎడ్లను ప్రదక్షిణలు చేయించి, నైవేద్యాలు పిండివంటలు వాటికి తినిపించారు.ఏడాది పొడవునా తమకు సేవలందించి చేదోడువాదోడుగా ఉండే ఎద్దులను వ్యవసాయ కుటుంబాల వారు సాక్షాత్తు నంది స్వరూపులుగా భావిస్తారు. శ్రావణ మాసం వచ్చే చివరి అమావాస్య రోజున ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు తినిపంచడం ఆనవాయితి. ఎద్దులకు ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ ఆలయాల చుట్టు ప్రదిక్షణలు చేసి పిండి వంటలు తినిపించారు.ఊరూరా ఎడ్ల పొలాల సందడి నెలకొంది.గ్రామాల్లో యాంత్రీకరణలో భాగంగా ఎడ్ల వినియోగం తగ్గిపోవడంతో ఊరేగింపులో వాటి కొరత స్పష్టంగా కనబడింది. అయితే సోమవారం కొన్ని గ్రామాల్లో ఎడ్లపొలాల అమావాస్య నిర్వహించగా మరికొన్ని గ్రామాల్లో మంగళవారం సైతం నిర్వహించనున్నారు.

## ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ వారోత్సవాలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

68వ భారతీయ జీవిత బీమా సంస్థ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా ఎల్ఐసి ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట బ్రాంచ్ లో ఘనంగా వారోత్సవాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ మేనేజర్ వి. రామచంద్రం, ముఖ్య అతిథి ఐడిబిఐ బ్యాంక్ ఏజీఎం నిజామాబాద్, చంద్రమౌళి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. బ్రాంచ్ ఎడిఎం లక్ష్మి, ఉద్యోగులు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, క్లియ మిత్రులు, ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈనెల 6 వరకు ఈ వారోత్సవాలు జరుపుకొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ చాంపియన్షిప్



### విజేతలుగా రామన్న ములుగు జిల్లా, కీర్తి హైదరాబాద్

### నగదు ప్రోత్సాహక నజరాణాలు అందజేసిన అతిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ విజయవంతంగా ముగిసింది. నిజామాబాద్ జిల్లాలోనిఆర్మూర్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ 8వ రాష్ట్ర సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఫయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ పోటీలలో రాష్ట్ర జట్టు మెడల్ సాధించేలా కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని క్రీడలు జరుపుకోడానికి ఈ ఇండోర్ స్టేడియం ను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడిదల రవి గౌడ్ మాట్లాడుతూ ఈనెల 31 నుంచి అక్టోబర్ 4 వరకు జమ్మూ కాశ్మీర్ లో జరిగే సబ్ జూనియర్ జాతీయ పోటీలలో పాల్గొని క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. ఎంపికైన క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు తన వంతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రోత్సాహక నగదును అందజేశారు. రెండు ఇండోర్ స్టేడియం లను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ. లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించుటకు దాని బాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. టోర్నమెంట్ కన్వీనర్, జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఆర్మూర్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఈ పోటీలకు హాజరై జయప్రదం చేసిన అందరూ 24 జిల్లాల కోచ్, మేనేజర్, పిఈటి, పీడీలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో నిర్వహించే అన్ని విద్యార్థుల కార్యక్రమాలు అన్నిటికీ మా సహాయ సహకారం ఉంటదని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ సైతం విజేతలకు ప్రోత్సాహక నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాం కుమార్, ఆర్మూర్ రోటరీ సంస్థ అధ్యక్షుడు రాజ్నిష్, సభ్యులు రాస ఆనంద్, వన్నెల దాస్, విద్య ప్రవీణ్, జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఛైర్మన్ బొజ్జ మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఈ. భూపతి, కోశాధికారి మర్కంటి గంగామోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా టెలికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంగీతరావు, రాజ్ కుమార్, సభ్యులు నాగభూషణం, అనిల్, నరేష్, కామారెడ్డి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాయి మౌర్య, పాఠశాల ఉపాధ్యాయులు భూమేశ్వర్, రాజేందర్, గంగా నరసయ్య పాల్గొన్నారు.

### విజేతలు వీరే

బాలుర విభాగంలో రామన్న (ములుగు జిల్లా) ఛాంపియన్షిప్ సాధించగా ద్వితీయ స్థానంలో చాణక్య (కరీంనగర్), తృతీయ స్థానం సాత్విక్ (ములుగు), నాలుగవ స్థానంలో సిద్ధార్థ (కరీంనగర్) నిలిచారు. అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి స్థానం కీర్తి (హైదరాబాద్) ఛాంపియన్షిప్ సాధించగా ద్వితీయ స్థానం ఆనందిత (నిజామాబాద్), తృతీయ స్థానం రోహిణి ప్రియ (ములుగు), నాలుగో స్థానంలో నవ్య (హనుమకొండ).

## టైక్వాండో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

మోపాల్ మండలం బోర్గాం (పి)లోని బిగ్ ఫైటర్స్ తైక్వాండో హబ్ అకాడమిలో తైక్వాండో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్ లో 50 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యతలను ప్రదర్శించారు. బెల్ట్ టెస్ట్ లో అర్హత సాధించిన క్రీడాకారులకు బెల్టులు ప్రధానం చేశారు. తైక్వాండో ఇంటర్నేషనల్ కోచ్ డాక్టర్ అబ్దుల్లా ఫరూకి పర్యవేక్షణలో జరిగిన టెస్టులో తైక్వాండో అకాడమీ కోచ్ నరహరి పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నవీపేట్‌లో కూలిన ఇల్లు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అల్పపీడన ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నవీపేట్ మండల కేంద్రంలో ఒక నివాస గృహం కూలిపోయింది. మండల కేంద్రానికి చెందిన బుడ్డ నాగన్న కు చెందిన ఇల్లు వర్షాలకు తడిసి కూలిపోయింది. ఆసమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

## చెరువులో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త-ఎడపల్లి/నవీపేట్

మండలంలోని అభంగపట్నం గ్రామానికి చెందిన సాయమ్మ (65) ఆదివారం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం అభంగపట్నం కు చెందిన లక్కీ సాయమ్మ కు ఇద్దరు కూతుర్లు పెళ్ళిలై వెళ్లిపోగా ఇంట్లో ఒంటరిగా ఉంటూ కూలీ చేసుకుంటూ ఉండేదని,గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సాయమ్మ ఆదివారం ఉదయం వేకువజామున ఇంటి నుండి బయటకు వెళ్లిందని, ఇంటిముందు ఉండే వారు మృతురాలి కూతురుకు సమాచారం ఇవ్వగా కూతురు వచ్చి ఇంటి చుట్టుప్రక్కల, బంధువుల ఇంటిలో వెతికిందని తెలిపారు. సోమవారం ఉదయం గ్రామంలోని ఎర్రకుంట రిజర్వాయర్ లో పడివున్న మహిళ మృతదేహం ను సాయమ్మడిగా గుర్తించగా, మృతురాలి కూతురు రెమ్మ స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ హాస్పిటల్ కు తరలించామని నవీపేట్ ఎస్సై వినయ్ తెలిపారు.

## ఎడపల్లిలో 75 ఎంఎం వర్షపాతం నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అల్పపీడనం ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎడపల్లి మండలంలో సోమవారం ఉదయం నుండి వర్షం కురుస్తూనే ఉండడంతో చెరువులన్నీ నిండుకుండలా దర్శనమిస్తున్నాయి.ఈ మేరకు భారీ వర్షాలతో మండలంలో 75 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ ధన్వాల్ పేర్కొన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,కూలే దశలో ఉన్న ఇండ్లలో నుండి ప్రజలు వేరే స్థలాలకు వెళ్లాలని సూచించారు.భారీ వర్షాల కారణంగా కుర్ణపల్లి గ్రామంలో రెండు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని వారిని స్థానిక రెవెన్యూ సిబ్బంది సురక్షిత స్థలాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. వర్షాల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రెవెన్యూ అధికారులు, సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని నీటి ప్రవాహాలు ఉన్నచోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## బస్తి దవాఖానాలను పట్టించుకునే నాధుడు లేడు..

### ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

### బాలానగర్ లో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ రవీందర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీ...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.దవఖానలో ఉన్న రోగులతో కలిసి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బాలానగర్ ప్రభుత్వాసుపత్రిలో ప్రతి నెల 60 నుండి 70 గర్భిణీ స్త్రీలకు డెలివరీలు జరిగేవని, అలాంటిది గత ఎనిమిది నెలలుగా ప్రతి ప్రభుత్వ దవఖానలో 20 నుండి 30 మందికి మాత్రమే డెలివరీలు జరగడం బాధాకరమన్నారు. సరైన సమయంలో వైద్యులు ఆసుపత్రికి రాక హాస్పిటల్లో సరైన సిబ్బంది లేక ఒకవైపు పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని హాస్పిటల్లో పనిచేసే వైద్య సిబ్బంది విష జ్వరాలు వచ్చే సమయంలో సెలవులు పెట్టుకోవద్దని కోరారు. ప్రభుత్వ దవకానలో కావలసిన సదుపాయాలకు తన వంతుగా సహాయం చేస్తానని కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన సహించేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మమతా,డాక్టర్ రాజ్యలక్ష్మి,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ మౌనిక పిహెచ్ ఎన్ రాములమ్మ సుపెర్వైజర్ రజిత,స్వరూపరాణి,పాపమ్మ,రవి,విక్టోరియా తోపాటు స్థానిక నాయకులు డి.కృష్ణామూర్తి,నర్రా దేవేందర్ స్టాఫ్ నర్స్ డి.లక్ష్మి కుమారి,కె. లక్ష్మి సిబ్బంది అభిషేక్ రెడ్డి,నాగార్జున, తదితరులు ఉన్నారు..

TIMES OF VARTHA (03-09-2024)ma_times of varha main (13-2).qxd 9/3/2024 7:07 AM Page 7



## ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్‌కు డాక్టరేట్

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:



రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు, సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి, పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. సోమవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు. సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విద్యార్థులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషకులు దాదాపు 3 సంవత్సరాలు విశ్లేషించి, గౌరవ ప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు. ఈ స్నాతకోత్సవం పట్టాభిషేకంలో పాల్గొని, తన సేవలను గుర్తించి, డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి, కిషోర్ వర్మ, సృజన, గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ సురేష్, కమల్ కిషోర్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:





వర్షాకాలంలో అంతటా విషజ్వరాలు ప్రబలుతున్నాయని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సురేష్ తెలిపారు. సోమవారం ఇల్లంద గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం 1,2 ఆద్వర్యంలో కేజీవిబి స్కూల్, గ్రామంలోని ఎస్సి కాలనిలో ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తికి చేపట్టే చర్యలపై ఆరా తీశారు. నివాస ఇళ్లవద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా సోకకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అవసరమైన వాళ్లకు పలురకాల పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. గ్రామ కార్యదర్శి రామారావుకు గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు సరోజ, రమాదేవి, అపరంజి, హెల్త్ అసిస్టెంట్ అనుమాస ప్రేమ్ ప్రసాద్, ఆశ కార్యకర్తలు సువర్ణ గ్రామస్తులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## జల విలయం.. జిల్లా వ్యాప్తంగా వరుణుడి ప్రతాపం









టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో మూడు రోజుల నుంచి నుంచి ఆదివారం ఉదయం వరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంది ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు చెరువులు మత్తడి దుంకుతున్నాయి జిల్లా వ్యాప్తంగా వరుణుడి ప్రతాపం ఉగ్రరూపం దాల్చుతున్న రిజర్వాయర్లు, చెరువులు లిపలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు లిభయం గుప్పిట్లో ముంపు బాధితులు లిచర్యలు చేపట్టని మంత్రులు, అధికారులు శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంది ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు చెరువులు మత్తడి దుంకుతున్నాయి. వాగులు ఉగ్రరూపం దాల్చడంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కొన్ని గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఒకవైపు ఈ వర్షం, ఇంకోవైపున ఆకేరు ఉప్పొంగడంతో చిన్న గూడూరు మండలంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి,రోడ్లన్నీ కొట్టుకుపోయి భీతా వాతావరణాన్ని తలపిస్తున్నాయి. మండల కేంద్రంలోని ఆఖరు ఉగ్రరూపం దాల్చి గంగమ్మ పడిపోయింది బ్రిడ్జి వద్ద రోడ్డు గండిపడగా మానుకోట నుండి చిన్నగూడూరు మీదుగా ఉగ్గంపల్లి, ఏల్లంపేట, మరిపెడ బంగ్లా రాకపోకలు నిలిచిపోయాయి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చెరువులు తెగిపోయాయి.

## మండల వ్యాప్తంగా దంచికొట్టిన వానలు..





### అతలాకుతలమైన జన జీవనం

### యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టిన మండల అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బోనకల్ మండలం అతలాకుతులమైనది. వాగులు వంకలు చెరువులు పొంగి పోర్లుతున్నాయి. రెండు రోజుల నుండి మండల స్థాయి అధికారులు ఇంచార్జ్ ఎంపీడీవో వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి , తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్,లు మండలంలో బస చేసి గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందిస్తున్నారు. పొంగిపోతున్న వాగుల వద్ద ప్రజలు దాటకుండా రహదారికి అడ్డుగా ట్రాక్టర్ ట్రక్కులను పెట్టిస్తున్నారు ముష్టికుంట్ల గ్రామంలో బీసీ కాలనీలో సుమారు 150 కుటుంబాలు డ్రైనేజీ పొంగి పర్లటంతో ఇళ్లల్లోకి నీరు చేరింది. వారందరిని ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించి వారికి ఆహారం అందజేశారు. ముష్టికుంట్ల గ్రామంలోని ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిలో డ్రైనేజీ పైపుల్లో మట్టి పేరకపోవడంతో మురికి నీరు బయటికి వెళ్లే పరిస్థితి లేక పోవడంతో , యుద్ధ ప్రాతిపదికన జెసిబి సహాయంతో తవ్వించి పేరుకుపోయిన మట్టి పైపులను తొలగించి వాటి స్థానంలో, కొత్త పైపులను తెప్పించి డ్రైనేజీ వాటర్ ను బయటికి పంపటానికి చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ బాలికల వసతి గృహంలో నీరు చేరడంతో మోటార్ల ద్వారా నీటిని బయటకు పంపి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్, ఇంచార్జ ఎంపీడీవో, మాట్లాడుతూ వర్ష ప్రభావం ఇంకా ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తలు వహించాలని అత్యంత అవసరమైతే తప్ప,బయటికి రావద్దని, ఎలాంటి అవసరం ఉన్న గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు , ప్రభుత్వానికి సంబంధించిన సిబ్బందికి తెలియచేయాలని కోరారు. అలాగే అన్ని పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఇంకా వర్ష ప్రభావం ఉన్నందున గ్రామాల్లోనే ఉంటూ ప్రజలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల పంచాయతీ కార్యదర్శి రఘు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


## వైయస్సార్ రాష్ట్ర ప్రజలకోసం చేసిన సేవలు మరువరానివి



### ఘనంగా యాదాద్రి జిల్లా లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

### వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హాయంలో రాష్ట్ర ప్రజలకు అందించిన అనేక సంక్షేమ పథకాలను ఆయన గుర్తు చేశారు. వైయస్సార్ పేద ప్రజల ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకానికి ప్రవేశపెట్టారని అనిల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి విద్యను పొందేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో అనేకమంది పేద విద్యార్థులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయ్యారని ఆయన వివరించారు. అంతేగాక ఆయన హయంలో ప్రవేశపెట్టిన ప్రతి పథకం నేటికీ ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర సేవా ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, ప్రధాన కార్యదర్శి షేక్ వాజిద్, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



- నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్
- నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఎంతగానో అభివృద్ధి చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో గల మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి లతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే వారి భవిష్య త్తులో ఉత్తమ నాయకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిసంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొప్పిశెట్టి దినేష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, బి రమాదేవి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, కార్పొరేటర్ గంధం రాజు, మేకల మైకేల్, రవికుమార్, ఫణీంద్ర, శివ చౌదరి,మొజ్ భాయ్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, మారుతి, జోజమ్మ, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి,వనజ, పద్మజ, లక్ష్మి, రేణుక, మమత, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, కుమ్మ బాబురావు, వైఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, నాయకురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మరి ఇతర అనుబంధ సంస్థలు, భారీ ఎత్తున పాల్గొని వైఎస్ఆర్ కి నివాళులర్పించినారు...



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
03-09-2024


## హరిజన బస్తీలో లో హైడ్రా అధికారులు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోండి.. కృష్ణా రావు

### పేదప్రజల ఇండ్ల జోలికి వస్తె ఊరుకునేది లేదు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజక వర్గం ఓల్డ్ బోయిన్ పల్లిలోని హరిజన బస్తీలో హైడ్రా నోటీసులు అందుకున్న బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్,ఈ సందర్బంగా ఎమ్మెల్యే కృష్ణా రావు మాట్లాడుతూ, తమ కుటుంబాలను ఆదుకోండి నిరుపేదలను కాపాడండి అంటూ బాధపడుతున్న కాలనీ వాసులు, ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటున్న నిరుపేదల ఇండ్లకు నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదు, పేద ప్రజల జోలికి వస్తె న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా నిరుపేదల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి తప్ప నాశనం చెయ్యద్దు, హరిజన బస్తీలో నోటీసులు ఇచ్చిన హైడ్రా అధికారులు వెనక్కి తీసుకోండి –, పేదప్రజల ఇండ్ల జోలికి వస్తె ప్రజలకు మద్దతుగా నిలపడుతాం – ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## భట్టి ఆదేశాలతో తుఫాన్ అత్యవసర మరమ్మత్తుల పనులు

### స్థానికంగా పనులను పరిశీలించిన బీపీ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్




ఇటీవల విపరీతంగా కురుస్తున్న వర్షాలకు అనేక పట్టణాలు,పల్లెలు అతలాకుతలమయ్యాయి. మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలో పలుచోట్ల వర్షపు నీరు నిలిచిపోయి పలు గృహాలు నీట మునిగాయి. స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్ని గ్రామాల్లో అత్యవసరం మరమ్మత్తుల పనులను చేపట్టాల్సిందిగా, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించిన విషయం తెలిసినదే. అందులో భాగంగా బోనకల్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహించిన మరమ్మత్తుల పనులను మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ లు పర్యవేక్షించారు. స్థానికంగా తలెత్తిన కొన్ని సమస్యలను బీపీ నాయక్ స్వయంగా పరిశీలించి స్థానికులతో మాట్లాడి మరమ్మత్తు పనులను కొనసాగించేందుకు చొరవ చూపారు. ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర సహాయార్థం పంచాయతీ అధికారులు, సిబ్బందిని వెంటనే సంప్రదించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సదా ముందు ఉంటామని ఈ విపత్కర పరిస్థితి ఎదుర్కోవడానికి ప్రజలందరూ ఏకమై ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఎల్ బి నగర్ జోనల్ కార్యాలయములో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ ప్రజావాణి కార్యక్రమములో టౌన్ ప్లానింగ్ కు సంబంధించిన సమస్యలపై మొత్తం మూడు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తెలిపారు.



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ షానూర్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు అమానుల్లా, మైనార్టీ షాదీ ఖానా చైర్మన్ ఎజాస్, సీనియర్ నాయకులు హమీద్ ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

# కోనారెడ్డి చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

### కట్ట మరమ్మతు పేరుతో గత ప్రభుత్వం కోట్ల రూపాయలు దండుకున్నారు

### సీఎం, మంత్రితో మాట్లాడి 100 కోట్ల నిధులతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం

### ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రికవరీ చేస్తామనీ హామీ

### హైదారాబాద్ లో హైడ్రా, ఇక్కడ వాడ్రా చట్టాన్ని అమలు చేస్తాము

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు





టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని కోనారెడ్డి చెరువు కాలువ నుండి వస్తున్న నీళ్లు, దమ్మన్నపేట నుండి వస్తున్న నీళ్లతో కొనారెడ్డి చెరువులోకి అధికంగా నీళ్ళు రావడంతో కట్టపై రెండు చోట్ల బుంగ పడి ప్రమాదకరంగా ఉందన్న విషయాన్ని తెలుసుకొని కొనారెడ్డి చెరువు కట్టను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరిశీలించారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కోనారెడ్డి చెరువు కట్టకు బుంగ పడి, ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి, ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వం చెరువు మరమత్తు పేరుతో కోట్ల రూపాయల దండుకొని, చెరువు కట్టను నిర్వీర్యం చేశారు. మన ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం శాశ్వత పరిష్కారం కింద సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.100 కొట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి, సిఎన్ఎస్ పద్ధతి ద్వారా కట్టను నిర్మిస్తే, మత్స్యకారుల సోదరులు, రైతులు చెరువుపైన ఆధారపడి ఉన్నందున ఆ కుటుంబాలు ఆర్థికంగా బాగుపడతాయని అన్నారు. అలాగే ఈ చెరువు కట్టను మిని ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేస్తే పర్యాటక కేంద్రంగా ఉంటుందని, అందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. గత కొద్దిరోజుల క్రితం కోనాచలం కాలువ నుంచి కోనారెడ్డి చెరువుకు వచ్చే కాలువను సందర్శించి ఎమ్మెల్యే సొంత నిధులతో మరమ్మత్తులను చేయించడం జరిగిందన్నారు. రైతులు కోనారెడ్డి చెరువు అక్రమణకు గురైందని తెలపగా, స్పందించిన ఎమ్మెల్యే హైదారాబాద్ లో అమలు చేస్తున్న హైడ్రా తరహాలో ఇక్కడ వాడ్రా చట్టాన్ని తీసుకువచ్చి, దురాక్రమణలను అరికట్టే విధంగా చర్యలకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట బుంగపడడంతో భారీ వర్షంలో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులకు సహకరించి కట్ట బుంగ పూడ్చటానికి కృషి చేసిన వారందరికి ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మార్వో విజయ సాగర్, డిఈ రాజు కుమార్, ఏఈ అమర్నాథ్, పోలీసు అధికారులు ఎసిపి అంబటి నర్సయ్య, సిఐ కొమ్మూరి శ్రీనివాసరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



### ఇల్లందలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోనీ ఎస్సి కాలనిలోనీ ఇండ్లలోకి వరదనీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ ప్రాంతాలను పరిశీలించి, వరదలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ చెరువు కట్ట ప్రమాదంలో ఉందని నాయకులు, రైతులు తెలపగా ఎమ్మెల్యే చెరువు కట్టను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గత ప్రభుత్వం హయాంలో చేసిన పనులలో నాణ్యత లోపాలు, సరైన ప్రణాలికల లేక, వాటి తప్పిదాల వల్ల అనేక ప్రాంతాలలో అభివృద్ధి పనులలో ప్రజలకు నష్టం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసుకుందామని తెలిపారు. చెరువు కట్ట మరమ్మతు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోమటికుంట కట్టను పరిశీలించి, వరద నీటిని గ్రామంలోకి వెళ్లకుండా, కుంటలోకి, కుంటనుండి చెరువులోకి నిరు వెళ్ళేవిధంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మహ్మద్ చోటే మియా, గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, మల్లెపాక సమ్మయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

### అల్లాపూర్ డివిజన్ ముంపు ప్రాంతాల్లో సందర్శించి

# వరద భాదితులకు భోజన సదుపాయాలు కల్పించిన ఇంచార్జి బండి రమేష్...

### కార్యక్రమం లో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి,

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన అల్లాపూర్ డివిజన్ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాళాలు పొంగి పొర్లుతూ అక్కడి ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారడంతో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించి స్థానిక జోనల్ కమిషనర్ కి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలు అక్కడ పడుతున్న ఇబ్బందులను చూసి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా చలించి పోయారు, స్వార్థంతో కొంతమంది నాయకులు చేస్తున్న తప్పిదాలవలన ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని, గతంలో జరిగిన తప్పులు పునరావృత్తం కాకుండా చూసుకుంటామని బండి రమేష్ స్థానిక ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు సుమారు 1500 మందికి భోజన సదుపాయం కల్పించడంతో అక్కడి స్థానిక ప్రజలు బండి రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ డాక్టర్. తిప్పర్తి యాదయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ డాక్టర్. తిప్పర్తి యాదయ్య లోతట్టు ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ జాతీయ రహదారి సీతారా హెూటల్ దగ్గర,రెయిన్ బో హాస్పటల్ వద్ద, నాగోల్ లక్కీ హెూటల్ నీరు నిలువ ఉండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నాగోల్ చెరువు నుండి మూసిలో కలిసే మార్గంలో నీరు నిలవకుండా ఉండడానికి మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఎక్కడ చెత్త కుప్పలు నిలువ ఉంటాయో సిబ్బంది వెంటనే అప్రమత్తమై చెత్తకుప్పలను తొలగించాలని డిప్యూటీ ఇంజనీర్ ఎస్ డబ్ల్యూ ఎం రామ్ కి ట్రాన్స్పోర్ట్ వారిని డిసి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ వి. అశోక్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు,ఏఈ రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066